పత్రికాప్రకటన కాకినాడ, 4.5.2019

జిల్లాలో వివిధ సంక్షేమ కార్పొరేషన్‌ల క్రింద లబ్దిదారులకు 2018-19 లక్ష్యం క్రింద రుణాల పంపిణీ, యూనిట్ల స్థాపన ప్రక్రియను సత్వరం పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున బ్యాంకర్లను కోరారు.

శనివారం సాయంత్రం కలెక్టరేట్ కోర్టు హాలులో జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున సంక్షేమ కార్పొరేషన్ ఈడిలు, బ్యాంకుల కోఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించి లబ్దిదారులకు రుణాల పంపిణీ, యూనిట్ల స్థాపన ప్రగతి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018-19 సంవత్సర లక్ష్యం క్రింద 87 శాతం ఎస్‌టి కార్పొరేషన్ రుణాలు, 70 శాతం ఎస్‌సి కార్పొరేషన్ రుణాలు, 62 శాతం మైనారిటీ కార్పొరేషన్ రుణాలు, 46 శాతం బిసి కార్పొరేషన్ రుణాలు, 40 శాతం కాపు కార్పొరేషన్ రుణాల పంపిణీ లక్ష్యాన్ని బ్యాంకులు పూర్తి చేసాయని, మిగిలిన లక్ష్యాలను సత్వరం పూర్తి చేయాలని ఆయన బ్యాంకర్లను కోరారు. అలాగే రుణాలు పంపిణీ చేసిన లబ్దిదారుల యూనిట్ల స్థాపన కూడా ముమ్మరంగా చేపట్టాలని కోరారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్-2 సిహెచ్.సత్తిబాబు, ఎల్‌డిఎం బి.వి.సుబ్రమణ్యం, ఎస్‌సి కార్పొరేషన్ ఈడి కిషోర్, బిసి కార్పొరేషన్ ఈడి ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మి, మైనారిటీ కార్పొరేషన్ ఈడి ప్రభాకరరావు, బ్యాంకుల కోఆర్డినేటింగ్ అధికారులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)